Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
9-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 115

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మహిళా శక్తికి వందనం



అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి

మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

ఇంటికో ఎంటర్‌ప్రెన్యూర్, ఏఐ ఉండాలి

వెలిగొండకు కృష్ణా, గోదావరి జలాలు

ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరిగేలా భరోసా

మహిళలకు పెట్టుబడుల్లో 45% రాయితీ

ఎన్ని కాన్పులకైనా ప్రసూతి సెలవులు

మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు

ఒంగోలు, (క్రైమ్ మిర్రర్): మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు.

- మిగతా 2వ పేజీలో

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

పార్లమెంటరీ నిబంధలనే అసెంబ్లీలు పాటిస్తాయి

ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్




### మహిళాశక్తితో రాష్ట్రానికి

## చంద్రగ్రహణం వీడింది

పరేడ్ గ్రౌండ్స్‌లో 'ఇందిరా మహిళా శక్తి' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చితే బలమైన ఆర్థిక శక్తిగా తెలంగాణ

ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది

అన్నగా మాటిస్తున్నా.. కోటీశ్వరులను చేస్తా

అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత

మహిళాశక్తి సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు.

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్ర అప్పులపై సీఎం పచ్చి అబద్ధాలు

మీరు హామీలిచ్చి మమ్మల్ని అమలుచేయాలంటే ఎలా?

డీలిమిటేషన్‌పై స్టాలిన్, రేవంత్‌లవి బోగస్ మాటలు

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర అప్పులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు.

2లో




## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

దిశ యాప్‌ను కాపీ కొట్టి మహిళాశక్తి పెట్టారు

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

మహిళా దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటు

పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవంలో రోజా

2లో




## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది

కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్

రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది.

## కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు!

గుజరాత్‌లో రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు



2లో

పార్టీలో ఉంటూ బీజేపీకి పని చేస్తున్నారంటూ ఆగ్రహం

అలాంటి వారు బయటకు వెళ్లి పనిచేయాలంటూ అసహనం

ఇటీవలే మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయన్న రేవంత్

అగ్రనేత రాహుల్‌గాంధీ హెచ్చరికలతో

రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం

రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌కు కూడా వర్తిస్తాయేమోనంటూ చర్చ

## పోసానికి వరుస షాక్‌లు

20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు



# మహిళా శక్తికి వందనం

ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటిశృాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ÷నైల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

# పోసానికి వరుస షాక్‌లు

**విజయవాడ (క్రైమ్ మిర్రర్):** సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది. శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు.. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని.. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు.. నేను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను అని న్యామూర్తి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు.. నాకు గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయన్నారు.. తన ఆరోగ్య పరిస్థితిపై న్యాయమూర్తికి వివరించిన పోసాని.. కోర్టు హాల్లో గతంలో తనకు జరిగిన ఆపరేషన్ గురించి కూడా న్యాయమూర్తికి చూపించారు.. పోసాని చెప్తున్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విన్నారు న్యాయమూర్తి..అయితే, పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి వియవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు.. వైద్య పరీక్షల తర్వాత విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపర్చారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్.. వారి కుటుంబ సభ్యులు దూషించడం, సోయల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ జనసేన పార్టీకి చెందిన శంకర్ ఫర్యాదు చేయడంతో భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో భాగంగానే పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా నుంచి విజయవాడకు తీసుకొచ్చారు..

# మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది





పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు. గత పదేళ్లు రాష్ట్రానికి చందగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చందగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ఒకే రోజు తేడాతో సీఎం రేవంత్‌రెడ్డి.. మోదీతో తనకు మంచి సంబంధాలున్నాయని చెప్పడం, మరోవైపు కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్నది. రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం గుజరాత్‌కే పరిమితమవుతాయా లేక తెలంగాణకు కూ డా వర్తిస్తాయా అంటూ పార్టీ నేతలు ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా రాహుల్ వ్యాఖ్యల ఉద్దేశం వెనుక రేవంత్‌రెడ్డి కూడా ఉన్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సీఎంగా ఉంటూ ప్రధానిని మూడుసార్లు కలిశారు. సొంత పార్టీ సీఎంలకు లభించని ప్రధాని అపాయింట్‌మెంట్ ప్రతిపక్ష సీఎం అయి న రేవంత్‌కు ఎలా లభిస్తుందనే సం దేహాలు కాంగ్రెస్‌లో వ్యక్తమయ్యా యి. వారంరోజుల క్రితం హుటాహుటిన ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ మోదీతో భేటీ అయ్యారు. ఎప్పుడు పడితే అప్పుడు మోదీ అపాయింట్‌మెంట్ లభించడం, రేవంత్ అడిగిన పనులను ప్రధాని ఆమోదించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆరెస్సెస్ నేపథ్యం నుంచి వచ్చారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన పై మొదటినుంచి అనుమానాస్పదంగానే వ్యవహరిస్తున్నదనే అభిప్రాయాలున్నాయి. అనివార్య పరిస్థితు ల్లో సీఎం చేసిందే తప్ప.. ఇష్టంతో కాదనే అభిప్రాయాలున్నాయి. సీఎం ఎప్పుడు ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలిసినా ఆయన వెంట కాంగ్రెస్ విధేయులైన సీనియ ర్ మంత్రులు, నేతలు ఉండేలా జా గ్రత్తలు తీసుకుంటున్నది. మొదటి రెండుసార్లు ప్రధానితో రేవంత్ భేటీ అయినప్పుడు డిప్యూటీ సీఎం భట్టి వెళ్లగా, ఇటీవల మూడోసారి మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లారు. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాల పై కాంగ్రెస్ విధేయుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నది. ఓవైపు సీఎంగా రేవంత్‌ను నడిపిస్తూనే మరోవైపు ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసుకుంటుందనే చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్ పక్కదారి పడితే.. పరిస్థితిని ఎదుర్కొనేందుకు పలువురు సీనియర్ నేతలను సిద్ధం చేసినట్టు తెలిసింది.

# సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

**అమరావతి (క్రైమ్ మిర్రర్):** సూపర్ సిక్స్ పేరుతో మహిళలను నట్టేట ముంచారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.. మీకు మహిళా దినోత్సవాన్ని జరుపుకునే హక్కు లేదంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇందుకు బధ్యత వహించాలని వారిపై మండిపడ్డారు .. ఏపీలో చంద్రన్న దగ, చంద్రన్న పగ, చంద్రన్న పంగనామం, చంద్రన్న వెన్నుపోటు మాత్రమే అమలవుతున్నాయన్న ఆమె.. చంద్రబాబు మోసాలపై ఏపీ మహిళలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన మహిళాదినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. . సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. దిశ యాప్‌ను కాపీకొట్టి మహిళాశక్తి అని తీసుకుని వచ్చారని అన్నారు. రోజుకు 70 మంది మహిళలు, వృద్ధుల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. జగన్ హయాంలో దిశా పీఎస్‌లు, యాప్ తెచ్చి రక్షణ కల్పించారు.. చంద్రబాబు మళ్లీ యాభై వేలకు పైగా బెల్టుషాపులు పెట్టారు.. తల్లికి వందనం పేరుతో మహిళలకు పంగనామం పెట్టారు.. ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగ మహిళలు, యువతులను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు రోజా.. మహిళలు తిరగబడతారని చంద్రబాబుకు అర్థం అయింది.. అందుకే శక్తియాప్ పేరుతో యాప్ ని తెస్తున్నారు.. జగన్ తెచ్చిన దిశా యాప్‌ని చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు.. మహిళా భద్రత గురించి కేబినెట్‌లో ఏనాడూ చర్చించలేదు.. కానీ, గంజాయి, మద్యం వ్యాపారుల ప్రయోజనాల గురించి చర్చించారని మండిపడ్డారు. చంద్రబాబు, అనిత సొంత నియోజకవర్గాల్లో గంజాయి విపరీతంగా అమ్ముతున్నారు.. 30 వేల మంది మహిళలు అక్రమ రవాణా అయ్యారని చెప్పిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు? మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయటం పవన్ కే చెల్లిందని విమర్శించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేక పోతున్నారు.. కేంద్రంలో కూడా మీ కూటమి ప్రభుత్వమే ఉన్నప్పుడు ఎందుకు సీబీఐ విచారణ చేయించలేకపోయారు..? కనీసం, సుగాలి ప్రీతి తల్లికి ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వటం లేదు.. జనసేన నేతల చేతిలో మోసపోయిన మహిళలకి ఏం న్యాయం చేశారు అని నిలదీసిన ఆమె.. అసలు, మహిళా దినోత్సవం జరుపుకునే హక్కు పవన్ కల్యాణ్‌కి లేదన్నారు. మహిళల కన్నీటి శాపనార్థాలకు కూటమి ప్రభుత్వం పతనం అవుతుంది.. ఉచిత బస్సు పేరుతో అన్యాయం చేశారు.. తగిన సమయంలో మహిళలే చంద్రబాబుకు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు.

GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

## అఖిలపక్ష భేటీలో డిప్యూటి సిఎం భట్టి పిలుపు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్ల భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷-జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క.. అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.



### కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల మహిళా అధ్యక్షురాలుగా ఎస్.కె అశ్రబి చాంద్ ఏకగ్రీవ ఎంపిక

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లాలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాంపల్లి మండలానికి చెందిన ఎస్కే అశ్రబి చాంద్ ను కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల మహిళ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వారికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు మాధగోని మాధవి అపాయింట్మెంట్ పత్రాన్ని అందజేశారు. నాంపల్లి మండల అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన అశ్రబి చాంద్ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, నా ఎంపిక సహకరించిన రాష్ట్ర, జిల్లా మహిళా కమిటీ సభ్యులకు, మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ రైలు నడపండి

### రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

## అదుపుతప్పి కాకతీక కెనాల్‌లోకి దూసుకెళ్లిన కారు

### ఇద్దరు గల్లంతు.. ఒకరి మృతి

**వరంగల్ (క్రైమ్ మిర్రర్):** సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కాకతీయ కెనాల్‌లో గల్లంతు కాగా.. ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో మహిళను స్థానికులు అతికష్టం మీద రక్షించి ప్రాణాలు కాపాడారు. కుటుంబసభ్యులు ప్రమాదానికి గురికావడంతో బాధితురాలు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ ఎల్ఐసీలో డెవలప్మెంట్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు. బంధువుల ఇంటికి వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఉదయం తన కారులో బయలుదేరాడు. అనితోపాటు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే అప్పటివరకూ సాఫీగా సాగిన వారి ప్రయాణం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురి చేసింది. వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. స్థానికులు చూస్తుండగానే ఎస్సారెస్పీ కెనాల్?లోకి కారు దూసుకెళ్లింది. దీంతో గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నం చేశారు. ఈ మేరకు కాలువలోకి దిగిన స్థానికులు బాధిత కుటుంబాన్ని రక్షించే ప్రయత్నం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వాహనం కొట్టుకుపోయింది. అతి కష్టం మీద ప్రవీణ్ భార్యను కాపాడగలిగారు. కాసేపటికే అక్కడికి చేరుకున్న గజఈతగాళ్లు ప్రవీణ్ కుమారుడి మృతదేహాన్ని వెలికి తీశారు. గల్లంతైన ప్రవీణ్, అతని కుమార్తె కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. మరోవైపు ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు ప్రమాదానికి గురికావడంతో మేచరాజుపల్లిలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

### కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి

### రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరపున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.



## మీ ఆహ్వానాన్ని మన్నించడలేక పోతున్నాం

### ముందస్తు కార్యక్రమాలతో అఖిలపక్షానికి రాలేం

### డిప్యూటి సిఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం) ప్రజాభవన్‌లో జరిగే అఖిలపక్ష సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి పంపిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తెలంగాణ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కట్టుబడి ఉందని.. చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృద్ధికి తాము కృషి చేస్తూనే ఉంటామని లేఖలో కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని ఇప్పటికే బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు

### మొత్తం 28 అంశాలపై చర్చించి..ప్రతిపాదనలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్. వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష.పీఎస్‌డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్-ఏ, బీ, సీ కింద కేటాయింపు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్-మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్?పీవీల రుణ పునర్నిర్మాణం. వర్తించే ఇంటర్‌తోకి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కిందకి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్‌ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన. ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన. ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

### సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

### రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామిలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4 ఆదివారం 9-3-2025

## ఎడిటోరియల్



# లింగ వివక్షకు దూరంగా మహిళ

### వారిని సమానంగా ముందుకు నడిపించాలి

### లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం !

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక-ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన



లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి.

భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

## దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

### భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో

### త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రులు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు.

ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా మహిళల పట్ల సమాజంలో మార్పు వస్తేనే ఇది సాధ్యం. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటున్నారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు. ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్టమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసుకున్నారు. మహిళలను వేధించినా లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగా కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. జగన్ హయాంలో మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినా లితంలేకుండా పోయింది. ప్రధానంగా



ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది. నమోదైన కేసులే ఇందుకు ఉదాహరణ. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వారి రక్షణ కోసం షీ టీమ్స్‌ని 2018లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడే వారిని ఊపేక్షించ కుండా వారిపై కేసులు నమోదు చేస్తోంది ఈ మహిళ రక్షణ వ్యవస్థ. షీ టీమ్స్ ఇలాంటి కేసుల్లో పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిందే తడవు... ఆకతాయిలు, పోకిరీలను అరెస్ట్ చేసింది షీ టీమ్స్ వ్యవస్థ. ఎవరైనా వేధిస్తే గతంలో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి మహిళలు ముందుకొచ్చే వాళ్లు కాదని,కాని ఆన్‌లైన్‌లో, వెబ్ సైట్ ద్వారా అవగాహన కల్పించడంతో ఫిర్యాదులు చేయడానికి ధైర్యంగా ముందు కొస్తున్నారు.

# ఫ్రాడ్ మెసేజెస్ పై తప్పకుండా ఫిర్యాదు చేయండి






**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్, మార్చి 8:** సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాలను నమ్మి సైబర్ ప్రమాదాలకు గురి కాకూడదని యుడబ్ల్యూఎం యువత సొసైటీ సభ్యురాలు ఉషారాణి అన్నారు. శనివారం మలక్పేట్ లోని డాన్ హై స్కూల్ లో జరిగిన సైబర్ సేఫ్టీ అండ్ డిజిటల్ లిట్రిసి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల్లో అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ విషయమై సంబంధిత సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదులు చేయాలని ఆమె పేర్కొన్నారు. దీంతోపాటు తల్లిదండ్రులు, పెద్దలు, టీచర్లకు తెలియపరచాలని ఆమె సూచించారు. మొబైల్ ఫోన్లలో మెసేజిల రూపంలో లేదా వాట్సాప్ లలో వచ్చే మోసపూరితమైన సమాచారాన్ని నమ్మి నష్టపోకూడదని ఆమె సలహా ఇచ్చారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి లేదా ఎవరినైనా కిడ్నాప్ చేసినట్లు తప్పుడు సమాచారాలను అందించే ఫేక్ వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని, అలాగే చిన్నారులకు అవసరమైన మేరకు ఇలాంటి వాటి నుంచి దూరంగా ఉంచాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. సోషల్ మీడియా ల ద్వారా తమ వ్యక్తిగత వివరాలను ఎలా గోప్యంగా ఉంచుకోవాలో ఆమె ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనవసరమైన సామాజిక లింకులను క్లిక్ చేయకూడదని ఆమె హితబోధ చేశారు. సైబర్ ప్రమాదానికి గురైన వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం, శజీవుల్లా ఫిరాసత్, విద్యార్థిని, విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను బోధిస్తారు...

### విద్యార్థులు విద్యతోపాటు సేవాగుణం అలవర్చుకోవాలి...

### విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన ఎలక్ట్రిక్ సిటీ డిపార్ట్మెంట్ అంజయ్య

**కూకట్ పల్లి, మార్చి 08 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థినీ, విద్యార్థులు విద్యతోపాటు సేవాగుణం అలవర్చుకోవాలని ఎలక్ట్రిక్ సిటీ డిపార్ట్మెంట్ అంజయ్య అన్నారు. శనివారం కోహిర్ మండలం పీచే రాగడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కేంద్రం సంగారెడ్డికి చెందిన విప్లవ రెడ్డి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిక్ సిటీ డిపార్ట్మెంట్ అంజయ్య పాల్గొని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సాయంగా పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, సర్టిఫికెట్ ఫైల్స్ అందజేశారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ వేదిక పైన కూర్చున్న మేమందరం కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉంటారన్నారు. వారు విద్యతోపాటు విద్యార్థులకు నైతిక విలువలను కూడా నేర్పుతారన్నారు. యోగ, ధ్యానం చేయడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు సేవా గుణం కూడా ఉండాలన్నారు. మరి ముఖ్యంగా కొందరు విద్యార్థులు చిన్నవయసులోనే చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పలికారు. మార్చి నెలలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక విద్యార్థులు 10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు అంకితం చేయాలన్నారు. మా పాఠశాల విద్యార్థులకు సహాయం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి సేవ దృక్పథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురు లింగయ్య, కాలేశా వలి, ఎల్సి మేడం, పద్మయ్య, స్వాతి, శరణప్ప, హెప్సిబా, పాఠశాల తాజా మాజీ విద్యా కమిటీ చైర్మన్ కె కృష్ణ పాల్గొన్నారు.







## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి: డాక్టర్ శ్వేతా ప్రియాంక

**చౌటుప్పల్, మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, రాజకీయ వంటి అనేకమైన రంగాలలో మహిళలు మరింతగా రాణించాలని డాక్టర్ శ్వేతా ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ పాలకూర్ల మురళి గౌడ్ అధ్యక్షతన శనివారం మహిళలకు అభినందన సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఆరోగ్య సదస్సును డాక్టర్ శ్వేతా ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక పాల్గొని మాట్లాడుతూ... మహిళల ఆరోగ్యంపైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉందన్నారు. కాబట్టి మహిళలు తమ ఆరోగ్యము యెడల శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు, చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్, దబ్బటి శేఖర్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### సైకాలజిస్టు డాక్టర్ వినీల అన్నె



గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు ఆత్మస్థైర్యంలో ముందుకు వెళ్లినప్పుడే తమ లక్ష్యాలను సాధించుకోగలుగుతారని సైకాలజిస్టు డాక్టర్ వినీల అన్నె అన్నారు. వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. మునుముందు ఎదుర్కొనే పరీక్షలు కానీ, ఉద్యోగ అవకాశఋూల సమయంలో ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు బొడ్డు శ్రీధర్, సుమనళిని, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



గండిపేట్(క్రైం మిర్రర్): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ సందర్భంగా భారత రాష్ట్ర సమితది ఆధ్వర్యంలో శనివారం మణికొండ పరిధిలోని బాపిస్ట్ చర్చి, వీకర్స్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, పోచమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. పందేన్ వాగులోని దుర్గాంధంతో పాటు దోమల బెడదతో స్థానికులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. సమస్యకు పరిష్కార మార్గం వెంటనే చేపట్టాలని కోరారు. అలాగే నీటి సరఫరా పెంపుదలకు ఆరు ఇంచిల పైపులైన్ వేస్తూ దానితో పాటు డ్రైనేజీ లైన్ కూడా వేయాలన్నారు. జలమండలి అధికకారులు, మున్సిపల్ అధికారులు ప్రజా సంక్షేమం దృష్ట్యా తగిన పరిష్కారం కోసం సహకరిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుచందర్, శ్రీనాత్, మోహన్‌కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, సీనియర్ నాయకులు సంఘం శ్రీకాంత్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, మల్యాద్రినాయుడు, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, సుమనళిని, రమణమూర్తి, కందాడ ప్రవీణ్, బొడ్డు శ్రీధర్, దుర్గేష్, హరి, బిందులతో పాటు పెంటారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత...

### జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 08 :** భద్రాచలం పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వృత్తులలో రాణిస్తూ కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దుతున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు. వీరిలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, జయ భారతి హాస్పిటల్ డాక్టర్ జయ భారతి, ఎంతోమంది అనాథలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న సరోజిని వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు సరోజిని, భద్రాచలం సారపాక చుట్టుపక్కల వారికి ఎంతోమంది పిల్లలకు క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తున్నటువంటి వెంపటి శ్యామల టీచర్ వీరిని ఘనంగా సన్మానించారు.మహిళను మహిళగా గుర్తించినప్పుడే నిజమైన మహిళా సాధికారికత అని జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి అన్నారు. ఈ కార్యక్రమంలో జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి సభ్యులు కదాలి నాగరాజు, యూసఫ్ మియా, కుమారి శర్వాణి పాల్గొన్నారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్, మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. శనివారం చౌటుప్పల్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పారిశుద్ధ మహిళా కార్మికులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి సంధ్య మాట్లాడుతూ... సృష్టికి మూలం స్త్రీనేనని ప్రతి ఒక్కరు స్త్రీలను గౌరవించాలని తెలిపారు. ఈనాడు స్త్రీలు అన్ని రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. అనంతరం వెన్ రెడ్డి రాజు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు మహిళల చేత బెల్ట్ షాపులను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేయించి మహిళలకు మిఠాయిలు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, తొర్పునూరి భవాని, కాసాని ఐలమ్మ, పోలోజు జయశ్రీ, సుర్వి మంజుల, యానాల రాధిక, ఝాన్సీ రాణి, సువర్ణ లక్ష్మి, కొనని పద్మ, పల్చం నిర్మల, యామిని, సురోజు శోభ, జొన్నల రమ, జూకంటి రేవతి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు: డాక్టర్ రేవతి రెడ్డి

### సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శనివారం మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి కి శంకర్పల్లి సేవా ఫౌండేషన్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతు మహిళలకు భారతదేశం ఎంతో విలువ గౌరవం ఇస్తుందని అన్నారు. కరోనా సమయంలో డాక్టర్లు నర్సులు పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలు ఎంతో గొప్పవని ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోది సన్మానించడం జరిగింది. అలాంటి మహిళలను మనమందరం గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి, ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వేణీంద్ర చారి మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచడం జరిగింది.

# మహిళలకు సమాన పనికి సమాన వేతనం అందించాలి: అవ్వారు రామేశ్వరి

## ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మహిళలకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఐద్వా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్ చేశారు. శనివారం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చందన స్కూల్ నందు చింతకింది శారద అధ్యక్షతన "గౌరవంగా జీవించడం మా హక్కు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా అవ్వారు రామేశ్వరి పాల్గొని మాట్లాడుతూ... దేశంలో పని ప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, వేతన అసమానతలు ప్రపంచంలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. పురుషులతో సమానంగా పనిచేస్తున్న వారి వేతనాలలో పోల్చితే మహిళలు 40 శాతం మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో మహిళలు, పిల్లలపై హింస ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నారు. సగటున ప్రతి 15 నిమిషములకు ఒక అత్యాచారం నమోదవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే మహిళలు కూడా లైంగిక వేధింపులకు హింస ను ఎదుర్కొంటున్నన్నారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో సమానమైన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేతా ప్రియాంక, డాక్టరు ఉమామహేశ్వరి, డాక్టర్ చింతకింది ప్రత్యూష లను ఐద్వా చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో




శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు చింతకింది శారద, ప్రధాన కార్యదర్శి ఎండి రేష్మ, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, బావండ్లపల్లి సునంద, కొత్త స్వరూప, స్వప్న, గోశిక కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం పారిశుధ్య పనులను కమీషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ఉదయం 6 గడంటలకు 9వ డివిజన్‌లోని భారత్‌నగర్ కాలనీ, 17వ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీలలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. అలాగే ఫ్రైడే మార్కెట్‌లో స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, జగన్‌మోహన్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు ప్రేమతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లిలో సంబరాలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హజరై మహిళా మణులతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సష్టికి మూలం స్త్రీ అమ్మగా, ఆలిగా, సోదరిగా, స్నేహితురాలిగా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ తమవంతు పాత్రను పోషిస్తున్న మహిళా మహారాణులు ఎంతో గోప్పవారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు అద్భుతం.. సిబ్బందికి సన్మానం: సిఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్, మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా





చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఇన్స్‌పెక్టర్ మన్మథ కుమార్, మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. వారి అంకితభావానికి, ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు. కేక్ కటింగ్ అనంతరం, మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. మహిళా పోలీసుల సేవలు అద్భుతమని, మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి, భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇంటి, ఉద్యోగ బాధ్యతలను, సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ మహిళా సాధికారత, భద్రత కోసం కృషి చేస్తుందని ఇన్స్‌పెక్టర్ మన్మథ కుమార్ హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి

### సీఐటీ యూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్




గండిపేట్(క్రైం మిర్రర్): అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాటస్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దామని సీఐటీ యూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అన్నారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ క్లస్టర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమపై జరుగుతున్న దోపిడి, పీడినలకు మెరుగుకై, కనీస వేతనం పెరిగిన ధరలకు వేతనాల పెంపుకై, ఓటు హక్కుకై, ఉద్యోగ భద్రత, సుధీర్ఘ పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 115 ఏండ్ల చరిత్ర ఉందన్నారు. తరతరాల నుంచి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో ఉండడం మూలానా మహిళలు అవమానాలకు, హింసకు, దాడులకు గురవుతున్నారన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతి, సాధించామని అభివద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికి ఆడ పిల్లలపై, మహిళలపై అత్యాచారాలు, హింసాత్మక దాడులు, ప్రేమోన్మాద హత్యలు పెరుగుతున్నాయన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ఆదాయ అసమానలు, శ్రమదోపిడి వల్ల శ్రామిక మహిళలు కునారిల్లిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల జిల్లా ఉపాధ్యక్షులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యాదర్శి రామ్మోహన్‌రావు, జిల్లా నాయకులు పార్వతి, మండల నాయకులు ఎన్.జంగయ్య, మల్లేష్, జహంగీర్, కాటేదాన్ క్లస్టర్ నాయకురాలు యాదమ్మ, సుజాత, అనిత, అనసూయ, కుసుమ, కేతమ్మ, బిస్కుమారి, హైమావతి, లావణ్య, అనసూయ, సువార్త, ఈశ్వరి, అనిత తదితరులున్నారు.

## భవాని కాలనీలోని పార్కు స్థలాన్ని కాపాడాలని మంత్రికి వినతి



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగలిటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో పార్కులు, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ కోసం వెంచర్ వేసిన వ్యక్తులు వదిలి వేయడం జరిగిందన్నారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి పార్కు స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్ సష్టించి అమ్మేశారన్నారు. దీంతో తమ కాలనీకి పార్కు స్థలం లేకుండాపోతుందని వారు ఆవేధన వ్యక్తం చేశారు. స్పందించిన మంతద్రి సబంధిత అధికారులకు లేఖ రాస్తూ వివరణ కోరడం జరిగిందన్నారు. అదే విధంగా బాధ్యులపై చర్యలు తీసుకోని కాలనీ వాసులకు న్యాయం చేకూరేల చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్‌కుమార్, వెంకటేష్, మధు, సుధాన్‌రావు, శ్రీనివాస్, భిక్షుయాదవ్, వెంకట్, నవీన్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, వినోద్‌కుమార్, పరిమల్‌రాజ్, రాజశేఖర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, పవన్‌కుమార్, మహేష్‌కుమార్, సతీష్‌చంద్ర, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు రోడ్డు భద్రతా, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

### రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులకు చిన్ననాటి నుంచే రోడ్డు భద్రతా, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లోని శ్రీ మేధా హై స్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్‌గౌడ్, మండల విద్యాధికారి శంకర్‌నాయక్‌లు హజరైయ్యారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా హెల్మెట్స్‌ను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలల సమయంలోనే విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా మందిదని అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సోమ శ్రీనివాస్, డైరెక్టర్ భీంరెడ్డి, ప్రిన్సిపల్ రాజు, ట్రాక్స్ సోసైటీ ప్రాజెక్టు హెడ్ రాజేష్‌కుమార్,భాస్కర్ నేత తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

చౌటుప్పల్ మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు విజయరాణి మాట్లాడుతూ.. మహిళలు ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి వంటి ధైర్య సాహసాలను కలిగి ఉండి, నేడు సమాజంలోని మహిళలపై జరుగుతున్న హింసను ఎదుర్కొవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యపకురాలు లక్ష్మీ, మాధవి, ప్రియాంక, శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిని కలిసిన జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటి సభ్యులు



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ 2025 నూతన కమిటీ సభ్యులు శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడ్డ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో కార్తీక్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏప్రిల్‌లో జరగబోయే మహనీయుల జయంతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అ్యధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, పోతురాజు యాదయ్య, చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, వీర్లపల్లి నవీన్, పంబాల రాజు, గోడుగు సంజీవ, రఘుయాదవ్, రాముయాదవ్, అరుణ్, చిరంజీవి, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్వగూడెం జనార్ధన్ తదితరులున్నారు.

## మణికొండ బీఆర్ఎస్‌లో ఏవివోపిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండలోని బీఆర్ఎస్ వద్ద రంగారెడ్డి జిల్లా ఏవివోపిఏ మహిళా అధ్యక్షురాలు శ్రవంతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్ప, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇమ్మడి జెవెలెర్స్ అధినేత ఇమ్మడి రమేష్ హజరైయ్యారు. వారు మాట్లాడుతూ మహిళల విలువ సమాజంలో ఎంతో గొప్పదన్నారు. మహిళా దినోత్సవం అంటే నాలుగు గోడల మధ్య జరుపుకునేది కాదని ప్రజలందరి సమక్షంలో ఒక ధర్మకార్యంగా నెరవేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే మహిళలను సన్మానించడంతో పాటు కుట్టు మిషన్‌లు బహుకరించారు. ఈ సమాజంలో అత్తామామలకు సేవ చేస్తున్నటువంటి మహిళలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు చీరలను పంపిణి చేశారు.

# దారిదోపిడి కేసును చేధించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

## నిందితుల వద్ద నుంచి 8 లక్షలు స్వాధీనం

గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో దారి దోపిడికి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం డీసీపీ శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాల ప్రకారం రాఘవేంద్ర కాలనీకి చెందిన జితేందర్ బజాజ్ ఎస్‌ఆర్‌ఎం ప్రొడక్ట్స్ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన బ్యాంకు నుంచి 20 లక్షల డబ్బులు విత్‌డ్రా చేసుకోని వస్తున్నాడు. ఈ సమయంలో నలుగురు నిందితులు కారులో వచ్చి జితేందర్ బజాజ్ బైక్‌ను ఢీకోట్టి అతడిని బెదిరించి 20 లక్షల నగదు దొంగలించి పారిపోయారు. బాధితుడు వెంటనే మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రత్యేక బందాలుగా విడిపోయిన పోలీసులు అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేపట్టారు. దీతో ఇంతకు ముందు జితేందర్ బజాజ్ వద్ద పని చేసిన సచిన్ స్వామి, ప్రస్తుతం పని చేస్తున్న ప్రశాంత్, సీతారాం, హేమంత్‌శర్మలు ముఠా ఏర్పడి ఈ దొంగతనానికి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన వెంటనే నిందితులు ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర నుంచి రాజస్థాన్‌కు పరారైనట్లు పోలీసులు గుర్తించారు. మహారాష్ట్ర బార్డర్‌లో కారు దిగి బస్ ఎక్కి వెళ్లినట్లు సమాచారం అందుకున్నారు. రాజస్థాన్‌లో ముగ్గురు నిందతులు సచిన్, సీతారాం, హేమంత్‌శర్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతడి కోసం గాలిస్తున్నామన్నారు. నిందితుల వద్ద నుంచి 18 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్స్, ఒక కారును స్వాధీనం చేసుకోని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు లె లిపారు. కేసు చేధించడంలో ప్రతిభ చూపిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మక్సూద్ ఆలీ, ఎసై ్ర ప్రవీణ్, కానిస్టేబుల్స్ శ్రీకాంత్, రాజారావులను డీసీపీ అభినందించి వారికి నగదు రివార్డ్స్ అందజేశారు.






## నవ యువ యూత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరాంపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్య సిబ్బందిని సత్కరించారు. పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ చేతుల మీదుగా శాలువాతో సన్మానం చేశారు. అదే విధంగా పూరషోత్తం చేతుల మీదుగా గౌరీ ని శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చి మమ్మల్ని గౌరవించి సత్కరించిన నవ యువ యూత్ క్లబ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి వైద్యులు అందించే సేవలు ప్రశంసించదగ్గవి. వారి కృషిని గుర్తించి గౌరవించడమే మా లక్ష్యం అని పేర్కొన్నార.

## మహిళలు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందడం శుభపరిణామం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): మహిళలు పురుషులతో సమానంగా అభివృద్ధి చెందడం శుభపరిణామం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికితోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారిని శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ ప్రతిభ, నైపుణ్యాలతో దేశంలో అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామం అన్నారు. మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించడం మే కాకుండా ఇతరులకు ఉపాధిని కల్పిస్తున్నారన్నారు. మహిళా శక్తి చాలా గోప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జయంతి, అంజమ్మ, లక్ష్మి, సుధా, ధనలక్ష్మి, అనురాధా, మంగ,పూజ తదితరులు పాల్గొన్నారు.



## సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**చౌటుప్పల్ మార్చి 08, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హొమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ అనునిత్యం మహిళలకు అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాతరాజు ఆగయ్య, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తెమెట్టెలు సహాయం చేసిన వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నగేష్ .



గండిపేట్(క్రైం మిర్రర్): నిరుపేదల ఇంట్లో శుభకార్యాలకు తనవంతు సహాయం చేయడం బాధ్యతగా భావిస్తున్నానని వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నగేష్ అన్నారు. శనివారం గ్రామానికి చెందిన బాలమణి కుమారిడి వివాహానికి పుస్తెమెట్టెలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజల శ్రేయస్సు కోసం తాను ఎల్లవేళల అందుబాటులో ఉంటున్నానన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు.



## స్త్రీల గౌరవమే సమాజ అభివృద్ధికి పునాది : మారం శ్రీనివాస్

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జ్యోతిబా పూలే భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్త్రీ గౌరవించబడే చోట దేవతలు నివాసం ఉంటారు. ఆమె లేకపోతే సృష్టి లేదన్నది అక్షరసత్యం. మహిళల సాధికారత సమాజ పురోగతికి మూలస్తంభం" అని పేర్కొన్నారు. కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, "ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో కృషి చేయాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: జనయేత్రీ ఫౌండేషన్ మహిళల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, అన్ని రంగాల్లో వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. మహిళల హక్కులు, బాధ్యతలను సమానంగా పెంచేందుకు ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఫౌండేషన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ఏఎస్ఐలు తబిత, గోపమ్మ, ప్రధాన కార్యదర్శి మదిహా ఫాతిమ, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 100 మంది మహిళలను సన్మానించి, వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు, వివిధ రంగాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

# శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్: ఎడ్ల హిమబిందు





**చౌటుప్పల్ మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు, సిబ్బందికి శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యములో కేకులు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అలాగే, వివిధ విభాగాలలో సేవలు అందిస్తున్న ఉత్తమ మహిళలను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్ ఎడ్ల హిమబిందు మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో మహిళలు, పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో పనిచేస్తూ దూసుకుపోతున్నారన్నారు. మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళల పాత్ర లేనిదే సమాజ మనుగడ ముందుకు సాగదని పేర్కొన్నారు. మహిళలు తమ వృత్తితో పాటు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలివేలు, డాక్టర్ శిల్ప, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, హాస్పిటల్ మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితురాలికి కోర్టులో న్యాయం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ. 11 లక్షల పరిహారాన్ని చెల్లించాలని ఐదో అదనపు జిల్లా జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ జి. వేణు ఉత్తర్వులు జారీ చేశారు.దామరచర్ల మండలం రాళ్లవాగు తండాకు చెందిన యువతి దీరవత్ మీనా వాడపల్లి వద్ద లారీ ఢీకొని తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె చేతి భాగం పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. ఈ కేసు కోర్టులో విచారణలో ఉండగా, లోక్ అదాలత్‌లో ఇన్సూరెన్స్ అధికారులను పిలిపించి పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో రూ. 11 లక్షలు పరిహారంగా చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా ఎడిజె వేణు మాట్లాడుతూ, మిర్యాలగూడలో మూడు కోర్టుల్లో న్యాయాధికారులు లేని కారణంగా పూర్తిస్థాయిలో లోక్ అదాలత్ నిర్వహించలేకపోతున్నామని, అయితే కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు లోక్ అదాలత్‌ను ఉపయోగించుకుని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు.ఈ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, రెండో స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీదేవీ, ఎపిపిఓ దీపారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి. ఇబ్రహీం, కోశాధికారి పవన్ కుమార్, స్పెషల్ ఎజిపి శ్రీధర్ గౌడ్, గోదాల వెంకట్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులుగా నడికుడ శివ నియామకం

### నియమక పత్రాన్ని అందజేసిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి,(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులుగా నడికూడి శివ ను నియమించారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (%ఖూ=%), నడుకుడి శివకు నియమక పత్రాన్ని అందజేసి అభినందించారు, ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నాపై నమ్మకం తొ బాధ్యతను అప్పగించిన కె ఎల్ ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి,నందిగామ నర్సింహ్మా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బొక్క జంగారెడ్డి,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు రాజు నాయక్,శశికాంత్ నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు రెడ్డి,నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు,కొండూరి గణేష్,నారెడ్డిపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు,నడికుడ కార్తీక్,అమీర్‌పేట్ సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడి గా బానోత్ ప్రసాద్ నాయక్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ జన సమితి పార్టీ ఎస్టి సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడి గా బానోత్ ప్రసాద్ నాయక్ నియామకమైనారు. నిన్న ఖమ్మంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ హుస్సేన్ భట్టు రాజేందర్ ప్రసాద్కు నియామక పత్రాన్ని అందజేశారు. ఖమ్మం జిల్లాలోని మండలాల్లో ఎస్టీ సెల్ విభాగాలను నియమించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజే ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 08(క్రైమ్ మిర్రర్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. మహిళా సాధికారత సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.. గ్రామీణ, పట్టణ మహిళలను, యువతులను, వృద్ధ మహిళలను ఒకే గొడుగు కిందకు చేర్చి, ఆర్థిక స్వాంతంత్ర్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ద్వారా వారిని శక్తివంతం చేయాలనే సంకల్పంతో కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరిని కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ మహిళా శక్తి మిషన్ - 2025 కు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని, ఇందిరా మహిళా శక్తి బస్సు పథకంలో భాగంగా.. మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 600 బస్సులను కొనిపించి, వాటిని అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో నడిపిస్తూ.. మహిళా సంఘాలకు అద్దె చెల్లిస్తూ.. బస్సుల కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు సమకూర్చనుందన్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 10 లక్షల ప్రమాద బీమా వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలతో మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు .రాష్ట్ర మహిళా మణు లతోపాటు మునుగోడు నియోజకవర్గ ఆడపడుచులందరికి ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




# భాజపా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, మితిమిరినవి

### మున్సిపల్ అధ్యక్షురాలు: కడారి కల్పన



**చౌటుప్పల్ మార్చి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్ లోని గాంధీ పార్క్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం కడారి కల్పన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదన్నారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, మితిమిరినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలతో మహిళలని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని, నాయకులను ఆర్ గ్యారంటీల అమలుపై నిలదీయాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులతో గాంధీ పార్క్ నుండి తంగడపల్లి రోడ్డు చౌరస్తా వరకు అటు నుండి బస్ స్టేషన్ రోడ్డు మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి రావాలని నినదించారు. ఈ కార్యక్రమంలో రమణగోని దీపిక, తడక సురేఖ, నూనె మాధవి, పోలోజు గాయత్రి, రేవెల్లి స్వప్న, గోశిక నీరజ, ఊడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం జయశ్రీ, పిల్ల అంజమ్మ, ఊదరి శారద, వర్మ నాగరాణి, అమృతం కృష్ణవేణి, ఫర్ని గాయత్రి, బొడిగే పద్మ, బొడ్డు రేణుక, ఊడుగు మహేశ్వరి, పల్చం ఇందిరా, నల్లెంకి జ్యోతి, కాట్రోతు లక్ష్మీ, పి జ్యోతి, ఎన్ సరిత, గోశిక లావణ్య, పర్నే రాణి, ఇటకాల విజయ, బంగారు సంతోష, బాతరాజు లక్ష్మీ, కురుమిద్ద నవ్య , వీరమల్ల ధనలక్ష్మి, మాధగోని వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవ సందర్భంగా బోరు వేయించిన ఎమ్మెల్యే

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మహిళా దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల పరిధిలోని చోల్లేడు గ్రామంలో గ్రామ ప్రజలు నీటి సమస్యతో బాధపడుతుండటంతో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బోరు వేయించారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ఫ్లెక్సికి గ్రామ ప్రజలు పాలాభిషేకం చేసి,కృతజ్ఞతలు తెలిపారు.. మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, బుడిగపాక రవి, ముప్ప రవీందర్ రెడ్డి, జనీగల మహేశ్వరి సైదులు, యాదయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

నిజాంపేట్, క్రైమ్ మిర్రర్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ పరిధిలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, 2వ అధ్యక్షురాలు పద్మ గౌడ్, 3వ డివిజన్ అధ్యక్షురాలు లలిత, 23వ డివిజన్ అధ్యక్షురాలు మంజరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అర్పిత ప్రకాష్ ను పద్మ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ మహిళా నాయకులు బోట్ల సుజాత, తోట రాజేశ్వరి, వేముల రజని, దార్కోల్ జ్యోతి, సునీత, జయంతి, పబ్బా లావణ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం

### ఆశ్చర్యానికి గురిచేసిన హోంమంత్రి అనిత

**విజయనగరం, (క్రైమ్ మిర్రర్):** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఓ మహిళా కానిస్టేబుల్‌ను ఆశ్చర్యానికి, ఆనందానికి గురిచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనిత.. విశాఖ జిల్లాలోని మహిళా కానిస్టేబుల్ రేవతి ఇంటికి వెళ్లారు. కానిస్టేబుల్ రేవతి, ఆమె కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రేవతికి ఘనంగా దగ్గరుండి సీమంతం చేశారు. దీంతో రేవతి భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి వంగలపూడి అనిత అనుకోని అతిథిలా ఓ మహిళా హోంగార్డు ఇంటికి వెళ్లారు. విజయనగరం జిల్లా పోలీసు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సీనియర్ మహిళా హోంగార్డు ప్రమీల ఇంటికి వెళ్లి.. ఆమెకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రమీల, ఆమె కుటుంబసభ్యులతో కాసేపు ముచ్చటించిన హోంమంత్రి అనిత.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా హోంగార్డుకు చీర, పండ్లు అందజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఉన్నారు.



## నేటినుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

### భారీగా ఏర్పట్లు చేసిన తిరుమల అధికారులు

### ఉత్సవాల నేపథ్యంలో ఆర్జిత సేవలు రద్దు

తిరుమల,మార్చి8(ఆర్‌ఎన్‌ఎ): శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9వ తేదీఆదివారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్ప చుట్టూ నీటి జల్లులు పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సంప్రదాయ పుష్పాలు, కట్ ప్లవర్స్ వినియోగిస్తారు.తెప్పోత్సవాల కారణంగా 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకారణ సేవ, మార్చి 11, 12, 13 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణసేవను రద్దు చేశారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో 'నీరాళి మండపాన్ని' నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి. తొలిరోజు సాయంత్రం సీత ,లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## డ్వాక్రా సంఘాల వల్ల మహిళల్లో చైతన్యం: మంత్రి అచ్చెన్నాయుడు

**అంబేద్కర్ కోనసీమ, (క్రైమ్ మిర్రర్):** డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం వల్ల మహిళల్లో చైతన్యం వచ్చిందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ప్రవేశపెట్టినప్పుడు అందరూ విమర్శించారని అన్నారు. శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... మహిళలు జీవితాంతం గుర్తుపెట్టుకోవలసిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు.రోజు ఏపీలో పండగ వాతావరణం ఏర్పడిందని చెప్పారు. దేశంలోనే ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని.. అది డొక్కా సీతమ్మ వల్ల వచ్చిందని గుర్తుచేశారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఏదిగే విధంగా కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ పథకాల ద్వారా 12 లక్షల మంది మహిళలకు రూ.4 వేల కోట్లు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. యువనాయికుడు లోకేష్ నాయకత్వంలో వాట్సాప్ గవర్నెన్స్ వచ్చిందని ఉద్ఘాటించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాట్సాప్ ద్వారానే 200 ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

### సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్

### రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



**గాంధీనగర్, (క్రైమ్ మిర్రర్):** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి






### అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి

### మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

### మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# 12నుంచి రాజధాని పనులు ప్రారంభం

### మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి

### మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి




**కాకినాడ, (క్రైమ్ మిర్రర్):** రాజధాని నిర్మాణ పనులకు పిలిచిన టెండర్లను తెరిచినట్టు పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. సీఆర్డీఏతో పాటు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పిలిచిన టెండర్లు ఓపెన్ చేశామని చెప్పారు. ఈ నెల 12 నుంచి రాజధానిలో నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ రూ.40 వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను తెరిచినట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టు సంస్థలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ కూడా జారీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు చేపట్టలేకపోయినట్టు మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. కాకినాడలో మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో మహిళల కోసం చాలా పథకాలు పొందుపరిచామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయిందని విమర్శలు చేశారు. మున్సిపాలిటీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేకుండా చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క హామీని అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహిళలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తామని చెప్పారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో మే

లోగా జమ చేస్తామని మంత్రి నారాయణ అన్నారు.

# రంగన్న శవానికి రీ పోసట్ మార్టమ్

### డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న బాబు

### మండిపడ్డ వైకాపా నేత పేర్ని నాని



**మచిలీపట్నం, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల హామీలను డైవర్షన్ చేయటానికి తప్పుడు వార్తలు, తప్పుడు విచారణలు చేయిస్తున్నారని అంటూ ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని.. మరోసారి మండిపడ్డారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై స్పందిస్తూ.. సుగాలి ప్రీతి హత్య కేసు గురించి తీవ్రంగా పరిగణించరు.. కానీ, రంగయ్య మృతిపై మాత్రం తీవ్రంగా స్పందిస్తారంట.. జగన్ డ్రైవర్ నారాయణ యాదవ్ ఆ కేసులో సాక్షి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. కేబినెట్ లో ప్రజలకు చేయాల్సిన మేలు గురించి చర్చించలేదు.. కానీ, ఇతర అంశాలపై చర్చించారంటూ ఎద్దేవా చేశారు.. ఎన్నికలలో ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తారు.. అధికారంలోకి వచ్చాక తన తప్పుడు హామీల నుండి బయట పడటానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.. హామీలకు పంగనామాలు పెట్టారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినాష్ కు సంబంధం లేకపోయినా కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు పేర్ని నాని.. న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేసేలాగ పెద్దపెద్ద అక్షరాలతో వార్తలు రాయిస్తున్నారు.. నారాయణకు వైఎస్ వివేకా కేసుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.. బ్రెయిన్ ట్యూమర్ తో నారాయణ చనిపోయారు.. కల్లూరి గంగాధరరెడ్డిని 243వ సాక్షిగా ఉన్నాడు.. దీర్ఘకాలంగా షుగర్ వ్యాధితో మృతి చెందారని.. ఆయనది సహజ మరణం అని పోస్టుమార్టం రిపోర్టు కూడా ఉందని తెలిపారు. ఇక, శ్రీనివాసరెడ్డి 2018 సెప్టెంబర్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.. పోలీసుల వేధింపుల కారణంగానే సూసైడ్ చేసుకున్నట్టు సూసైడ్ నోట్ రాశారని గుర్తుచేశారు.. మరోవైపు.. వైఎస్ అభిషేక్‌రెడ్డి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు.. జగన్, సునీతమ్మ ఇద్దరికీ అభిషేక్ బంధువే అని వెల్లడించారు.. మల్టీ ఆర్గన్స్ డేమేజ్ వలన అభిషేక్ మృతి చెందాడు.. వాచ్‌మెన్ రంగన్నకు పోస్టుమార్టం అయ్యాక ఖననం చేశారు.. కానీ, రంగన్న గురించి కేబినెట్‌లో చర్చించారు.. డీజీపీతో పాటు కడప నుండి పోలీసు అధికారులు వచ్చి ప్రభుత్వ పెద్దల సందేశం తీసుకుని వెళ్లారు.. రంగన్నకు 2ప్లస్ 2 గన్ మెన్ లతో జగన్ ప్రభుత్వం భద్రత కల్పించారు.. చంద్రబాబు వచ్చాక 1ప్లస్ 1 భద్రతకు తగ్గించారని ఆరోపించారు.. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్ ఉండగా ఎలా అనుమానాస్పదంగా రంగన్న మృతి చెందారని ప్రశ్నించారు. ఇక, ఖననం చేసిన రంగన్న మృతదేహాన్ని మళ్ళీ బయటకు తీసి రీపోస్టుమార్టం చేస్తున్నారు.. మరి పరిటాల రవి హత్యలో సాక్షుల మృతిపై చంద్రబాబు ఎందుకు విచారణ జరపలేదని నిలదీశారు పేర్ని నాని.. ఎప్పుడో చనిపోయిన నారాయణ యాదవ్ మృతితో సహా అందరిపై విచారణ చేస్తారట.. ఎవరిని ఇరికించటానికి విచారణల పేరుతో వ్యవస్థలను నాశనం చేస్తారు అని నిలదీశారు.. ఎన్నికల హామీలను డైవర్షన్ చేయటానికి ఇలాంటి తప్పుడు వార్తలు, తప్పుడు విచారణలు చేయిస్తున్నారు.. రంగన్న ఇచ్చిన 164 స్టేట్‌మెంటులో అవినాష్ రెడ్డి పేరు లేదు.. అసలు ఏ సాక్షి కూడా అవినాష్ పేరు చెప్పలేదని మాజీ పేర్ని నాని తెలిపారు..



## ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం.

## రౌడీ కోసం రుక్మిణీ లేదట..!

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం తన లేటెస్ట్ మూవీ 'కింగ్‌డమ్'ను తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నాడు. ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డులపై కన్నేశాడు ఈ క్రేజీ హీరో. ఇక తన నెక్స్ట్ చిత్రానికి సంబంధించి స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఇటీవల ఓ క్రేజీ అప్డేట్ అయితే ఇచ్చారు. దిల్ రాజు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తమ బ్యానర్‌లో త్వరలో 'రౌడీ జనార్ధన్' అనే సినిమా తెరకెక్కుతుందని.. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటిస్తున్నాడని హింట్ ఇచ్చారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా మరో ఇంట్రెస్టింగ్ వార్త సినీ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా అందాల భామ రుక్మిణీ వాసంత్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్రయత్నించారట. అయితే, ఆమె బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేయలేనని చెప్పిందట. దీంతో ఈ సినిమాలో ఆమె నటించబోదనే వార్త కన్ఫర్మ్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



## 'రాబిన్‌హుడ్' నుంచి 'అది దా సర్‌ప్రైజు' వచ్చేస్తుంది..

హీరో నితిన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీపై ప్రేక్షకుల్లో పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకుల్లో అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి మరో సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమాలోని 'అది దా సర్‌ప్రైజు' అంటూ సాగే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సాంగ్‌లో హాట్ బ్యూటీ కేతిక శర్మ తన గ్లామర్ షోతో పాటు అదిరిపోయే స్టెప్పులతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ఇక ఈ పాటను మార్చి 10న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా వెల్లడించింది. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా భారీ తారాగణం నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 28న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది.



## ఓటీటీలో డైరెక్ట్ రిలీజ్ కి నయన్ లేటెస్ట్ సినిమా!

ప్రస్తుతం పలు చిత్రాలు థియేటర్స్ లోనే కాకుండా నేరుగా ఓటిటిల్లో కూడా విడుదల అవుతున్న సంగతి తెలిసిందే. అయితే కొన్నాళ్ల కితం కోవిడ్ సమయంలో వేరే దారి లేక పలు చిత్రాలు నేరుగా ఓటిటిలో వచ్చేవి కానీ ఇపుడు కూడా కొన్ని సినిమాలు ఓటిటి లోనే వస్తున్నాయి. ఇలా స్టార్ హీరోయిన్ నయనతార నటించిన లేటెస్ట్ సినిమా కూడా డైరెక్ట్ ఓటిటి రిలీజ్ కే రాబోతుంది. దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో నయన్ సహా నటుడు సిద్ధార్థ్ మరియు మాధవన్ లాంటి స్టార్స్ నటించిన కొత్త చిత్రం "టెస్ట్" పాన్ ఇండియా భాషల్లో ఈ ఏప్రిల్ 4 నుంచి డైరెక్ట్ స్ట్రీమింగ్ కి వస్తున్నట్టుగా ఇపుడు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇది స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో కనిపిస్తుండగా ఎస్ శశికాంత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇక ఈ చిత్రానికి శశికాంత్ తో పాటుగా చక్రవర్తి రామచంద్ర సంయుక్తంగా నిర్మాణం వహించారు. మరి ఈ సినిమాకి ముందు నయన్ నటించిన 'అన్నపూరణి' సినిమా కూడా నేరుగా ఓటిటిలోనే రిలీజ్ అయ్యిన సంగతి తెలిసిందే.




## జాన్వీ రోల్ పై బుచ్చిబాబు ఇంట్రెస్టింగ్ పోస్ట్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న భారీ చిత్రం కోసం అందరికీ తెలిసిందే. రామ్ చరణ్ కెరీర్లో 16వ సినిమాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా నేడు బ్యూటీ జాన్వీ కపూర్ బర్త్ డే వచ్చింది. అయితే మేకర్స్ ఈ చిత్రం నుంచి జాన్వీపై ఒక సింపుల్ పిక్ ని సెట్స్ నుంచి షేర్ చేశారు. అయితే తనకి బర్త్ డే విషెస్ చెబుతూ తన రోల్ టెర్రిఫిక్ గా ఉండబోతుంది అంటూ రివీల్ చేసాడు. అలాగే ఆడియెన్స్ కి మీ రోల్ ని చూపించడానికి చాలా వెయిట్ కూడా చేస్తున్నాను అంటూ తాను తెలిపాడు. దీనితో ఈ సినిమాలో ఈమెకి సాలిడ్ రోల్ దక్కేలా ఉందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.




## "వీరమల్లు" వసూళ్లపై తక్కువ అంచనాలే బెటర్!

తెలుగు సినిమా దగ్గర అపారమైన ఆదరణ అలాగే మంచి మార్కెట్ ఉన్నటువంటి హీరోస్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఒకరు. అయితే పవన్ కళ్యాణ్ ఇపుడు సినిమాలు సహా రాజకీయాలు రెండూ చేస్తున్నారు. అయితే పాలిటిక్స్ లో ఫుల్ టైం బిజీగా ఉన్న సమయంలో కూడా తాను వెంటవెంటనే సినిమాలు కూడా చేయడం జరిగింది. అయితే పలు రీమేక్ చిత్రాలని చాలా త్వరగానే ఫినిష్ చేసిన పవన్ స్ట్రెట్ సినిమాలు మాత్రం అంత త్వరగా ఫినిష్ చేయకపోవడం గమనార్హం. మెయిన్ గా తన నుంచి మొదటిసారిగా ఒక వారియర్ రోల్ లో హరిహర వీరమల్లు అనే సినిమా అనౌన్స్ అయ్యినపుడు ఉన్న హైప్ అంతా ఇంతా కాదు. పైగా పాన్ ఇండియా సినిమాగా అనౌన్స్ అయ్యిన ఈ సినిమా అనౌన్స్ అయ్యి ఐదేళ్లు దగ్గరకి వచ్చేస్తుంది. ఈ సినిమా అనౌన్స్ చేసిన తర్వాత పవన్ భీమ్లా నాయక్, వకీల్ సాబ్, బ్రో అనే మూడు రీమేక్ సినిమాలు చేసేసారు కానీ వీరమల్లు మాత్రం ఇంకా పూర్తి కాలేదు. తాను డేట్స్ ఇచ్చినపుడు మేకర్స్ వాడుకోలేకపోయారు అని తాను చెప్పారు కానీ ఆలస్యం మాత్రం చాలా అయ్యింది. అయితే ఇంత ఆలస్యం అవుతూ వస్తున్న సినిమా కోసం అభిమానులే ఇపుడు అంచనాలు తగ్గించేసుకుంటున్నారు. నిజానికి వారిలో ఎప్పుడో వీరమల్లు పై హైప్ సన్నగిల్లిపోయింది. దీనికి తోడు ఎన్నోసార్లు వాయిదా కూడా పడుతుండడంతో జెనరల్ ఆడియెన్స్ కి కూడా ఎప్పుడో రావాల్సిన సినిమా ఇప్పుడుకి అవుట్ డేటెడ్ అనే భావన కూడా రాకపోదు.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.